సూర్య

February 20, 2017

# టీచింగ్ ప్రాక్టీసెస్‌పై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్: ప్రముఖ జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అయిన జిందాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిహేవియరల్ సైన్సెస్ తాజాగా స్కూల్ ఎడ్యుకేషన్‌లో అత్యుత్తమ టీచింగ్ ప్రాక్టీసెస్ గుర్తింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. విద్యాభ్యాసన ప్రక్రియల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల చురుకైన ప్రమేయాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన అత్యుత్తమ సాంకేతికలు, ఉపకరణాలతో ఉపాధ్యాయులకు సాధికారత అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ జెఐబిఎస్ ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ పి సాహ్నీ తదితరులు సారథ్యం వహించారు.